క్లుప్తంగా

పర్యావరణాన్ని కాపాడాలి

భైంసారూరల్: పర్యావరణాన్ని కాపాడుకోవాలని డీఎల్‌పీవో సుదర్శన్ అన్నారు. సోమవారం మండలంలోని దేగాం, ఇలేగాంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు కాపాడితేనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. దేగాం పాఠశాలలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సిబ్బంది నర్సరీల్లో పెంచిన మొక్కలను నాటారు.

గండిరామన్న ఆలయంలో నిత్యాన్నదానం

నిర్మల్: జిల్లాకేంద్రంలోని గండిరామన్న దత్తసాయి ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదానం నిర్విరామంగా కొనసాగుతోంది. పవిత్ర శ్రావణమాసం ప్రారంభం కావడంతో సోమవారం గండి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఉప్పుల నందు తన పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయిదీక్ష సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతిరోజూ భక్తులకు నిత్యాన్నదానం చేస్తున్నామన్నారు. పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవాలు, ఇతర శుభకార్యాలను పురస్కరించుకుని నిత్యాన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సమితి సభ్యులు కోల శంకర్, మహేందర్ యాదవ్, కొప్పుల లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేష్, అనంతుల లక్ష్మణ్, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

నర్సాపూర్(జి): వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నిర్మల్ రూరల్ సీఐ రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించి కేసుల పురోగతిపై ఎస్సై హన్మాండ్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులకు పలు సూచనలు చేశారు. కొత్త చట్టాలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మాన్సింగ్, హెడ్ కానిస్టేబుళ్లు గోవింద్, సాయన్న, కానిస్టేబుళ్లు వెంకట్, మహేందర్ పాల్గొన్నారు.

పొదుపుతోనే భవిత

కుంటాల: పొదుపుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని భైంసా సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జె.దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం కల్లూరులో తపాలా సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. తపాలా శాఖ ద్వారా ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం సౌకర్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అతితక్కువ ప్రీమియంతో రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి, యువకుల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఓ నరేష్ కుమార్, బీపీఎంలు నందిని, రీతు నాగభూషణం, సిద్ధార్థ, శ్రీకర్, నరేష్, అఖిల్, స్వామి, బోజాబాయి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నర్సాపూర్(జి): మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన తోకల స్రవంతి, స్వప్న తల్లి ఇటీవల మరణించింది. చిన్నతనంలోనే తండ్రి వదిలేసి వెళ్లడంతో అనాథలుగా మారారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న స్వప్నకు సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విరాళాలు సేకరించిన రూ.17,180 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్‌చైన్‌గేట్: ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. రేషన్ కార్డులు, రూ.4వేల పింఛన్, పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన, గిరిజనేతర పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డాకూర్ తిరుపతి, తొడసం శంభు, గంగామణి, బి సుజాత పాల్గొన్నారు.

కుభీర్ విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

కుభీర్: మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సత్పాల్ కుల్దీప్‌కు బాసర ట్రిపుల్‌ఐటీలో ప్రవేశం లభించింది. పదోతరగతి వరకు కుభీర్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి 9.5 జీపీఏ సాధించగా ఎస్సీసీ కోటాలో ప్రవేశం లభించింది.

ఊరూరా ‘స్వచ్ఛదనం-పచ్చదనం’

- గ్రామాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ర్యాలీ
- పచ్చదనం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన



ఖానాపూర్: ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం

ఖానాపూర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాలలు, బస్టాండ్, తదితర చోట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్తపేట్, సింగాపూర్ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీవో రత్నాకర్‌రావు పాల్గొన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో సంతోశ్, ఖలీల్, శంకర్, అమానుల్లాఖాన్, షబ్బీర్‌పాషా, మనోహర్, దేవేందర్, రాజన్న పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు శంకర్, భూమన్నయాదవ్, మాధవ్‌రావ్, సుదర్శన్, రాజేందర్, రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

తానూరు: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. తానూరులో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వేణుగోపాల్, ఎంపీవో నర్సోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

మామడ: మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీకళ, ఎంపీడీవో గంగాసాగర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం అరుణ, ఈజీఎస్ ఏపీవో శివాజీ, హెల్త్ అసిస్టెంట్ మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుధ్యం, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధులపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీఎం సునంద, పంచాయతీ కార్యదర్శి వీణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ విశారద, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ తమ ఇళ్లచుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్, తాండ్ర(జి), సారంగాపూర్, తదితర గ్రామాల్లో ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులు అనిత, నర్సయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ప్రధాన వీధుల్లో మురికి గుంతలను పూడ్చివేయించారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని డ్యాంగాపూర్‌లో పచ్చదనం పరిశుభ్రతపై అధికారులు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటాలని సూచించారు. చిట్యాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ నవీన్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, కుమార్, వహీద్, సంతోష్, షబ్బీర్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, డీటీ పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

కుంటాల: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో ఎంఏ రహీం పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఏపీఎం అశోక్, ఏపీవో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి రాజబాపు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భైంసాటౌన్: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ మేనేజర్ గౌరీష్ అన్నారు. సోమవారం పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వకుండా చూసుకోవాలని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వైరల్ జ్వరాల బారిన పడితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏడీఈ ఆదిత్య, హెచ్‌ఈవో కలీమొద్దీన్, ఆశ, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రమైన కుభీర్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌సింగ్, ఈవో రాజేశ్వర్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సట్ల గంగాధర్, గంగారాం, కారోబార్లు పి.బాబు, బి.ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో జెడ్పీ సీఈవో గోవింద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం గాంధీనగర్, మాదాపూర్, లెఫ్ట్‌పోచంపాడ్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంపీవో ఖలీల్ హైమద్, ఏపీవో మంజుల, ఐకేపీ ఏపీఎం గంగామణి, కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంతో పాటు ధర్మోర, పంచగుడి, వట్టోలి, రాజూర, మన్మద్ తదితర గ్రామాల్లో ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోలమాన్ రాజ్, ఏపీవో మల్లేశ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మీనా, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్, రేవోజీపేట, గొడిసిర్యాల, దస్తురాబాద్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, రవీందర్, రామకృష్ణ, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్ : మండల కేంద్రంలో ఎంపీడీవో శివకుమార్, స్పెషల్ ఆఫీసర్ నందిని ఆధ్వర్యంలో కేజీబీవీ, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు మగ్దూమ్, గ్రామ పంచాయతీ ఈవో ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ అనూష, ఏపీవో శిరీష, ఏపీఎం గురుచరణ్, మాజీ వార్డు సభ్యులు అజీజ్, షమీముద్దీన్, లతీఫ్, విశ్వంబర్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


సారంగపూర్: జామ్‌లో విద్యార్థుల ర్యాలీ


తానూరు: వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు


మామడలో ర్యాలీలో పాల్గొన్న అధికారులు


నర్సాపూర్(జి): ర్యాలీలో పాల్గొన్న అధికారులు


లక్ష్మణచాంద: పార్‌పెల్లి ర్యాలీలో విద్యార్థులు


నిర్మల్‌రూరల్: చిట్యాలలో ఉపాధ్యాయుల ర్యాలీ


కుంటాల: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు


భైంసాటౌన్: కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు


కుభీర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


సోన్: మొక్క నాటుతున్న జెడ్పీ సీఈవో


దస్తురాబాద్: బుట్టాపూర్‌లో

నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం దేవేందర్, కోశాధికారిగా తీగల కేశవ్, ప్రచార కార్యదర్శిగా పీరటి మహేష్, కోర్ కమిటీ సభ్యులుగా ఉమామహేశ్వర్, పిట్ల సాయన్న, పవన్, శేషాద్రి, భోజన్న, రాజు, భూమేష్, మహేష్ ఎన్నికయ్యారు.

హిందూ ఉత్సవ కమిటీ ఎన్నిక

ముధోల్ : హిందూ ఉత్సవ కమిటీని సోమవార ం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రోళ్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా ధర్మపురి సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా పోతన్నయాదవ్, ఉపాధ్యక్షులుగా తాటివార్ రమేశ్, కోరి పోతన్న, రూమో ల్లా జీవన్, కోశాధికారిగా సతీష్, సంయుక్త కార్యదర్శిగా దేవోజీ భూమేష్, మోహన్‌యాదవ్, సంజీవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాగదేవత ఆలయానికి విరాళం

మామడ: మండలంలోని పొన్కల్ నాగదేవత ఆలయానికి సోమవారం కాంట్రాక్టర్ విజయ భాస్కర్‌రెడ్డి రూ.2.50 లక్షలు విరాళంగా అందించారు. ఆలయ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ కొరి పెల్లి సుధాకర్‌రెడ్డి, గ్రామస్తులు గంగయ్య, నరేష్, రాజేశ్వర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

బాసర: ఎమ్మెల్యే రామారావు పటేల్ మంగళవారం బాసరకు రానున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కిషోర్ దేశాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

‘హరిత’ టెండర్ రద్దు చేయాలి

కడెం: కడెం హరిత రిసార్ట్ టెండర్ రద్దు చేయాలని మాజీ ఎంపీపీ అలెగ్జాండర్, కాంగ్రెస్ నాయకులు దేవేందర్‌గౌడ్, చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో టూరిజం శాఖ చైర్మన్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. టెండర్ రద్దుచేసి నూతన టెండర్ పిలవాలని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ ‘ఏ’లో చేర్చాలి

నర్సాపూర్(జి): ముదిరాజ్‌లను బీసీ ‘డీ’ నుండి బీసీ ‘ఏ’లోకి మార్చాలని కోరుతూ సోమవారం సంఘ సభ్యులు తహసీల్దార్ సోమ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ము దిరాజ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర్, పిట్ల సాయన్న, భోజన్న, పవన్, శేషాద్రి, రాజు, భూమేష్ , పిట్ల మహేష్ పాల్గొన్నారు.

తానూరు: ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరుతూ సోమవారం ఆసంఘ నాయకులు తహసీల్దార్ లింగమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యోగేష్, సాయి, పోశెట్టి, మల్లేశ్, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

భైంసాటౌన్: ఆపన్నులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే పి. రామారావుపటేల్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్‌ఎస్ కాటన్‌లో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భైంసా పట్టణంతో పాటు మండల పరిధిలో భారీగా పెండింగ్‌లో ఉన్న దాదాపు 400 మంది లబ్ధిదారులకు చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజేశ్‌బాబు, పార్టీ పట్టణాధ్యక్షులు మల్లేశ్వర్, నాయకులు నారాయణరెడ్డి, సోలంకి భీంరావు, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

విధుల్లో నిర్లక్ష్యం వహించరాదు

భైంసారూరల్: అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. సోమవారం భైంసా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి నివేదికలు అందించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, పశు వైద్యాధికారి విఠల్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీంరావు, రాజేశ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాసం సందడి

కుంటాల/ముధోల్/బాసర/భైంసారూరల్/లోకేశ్వరం/కుభీర్/దిలావర్‌పూర్: జిల్లాలోని వివిధ ఆలయాల్లో సోమవారం శ్రావణ సందడి నెలకొంది. శ్రావణమాసం ప్రారంభం కావడంతో శివలింగాలకు అభిషేకం, అర్చన నిర్వహించి అన్నపూజ చేశారు. కుంటాల మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి కుభీర్‌కు చెందిన మ్యాకల నర్సప్ప రూ.10వేలు విరాళంగా అందజేశారు. బాసరలో భక్తుల కొంగు బంగారంగా వెలుగొందుతున్న శ్రీపాప హరేశ్వర ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి అభిషేకాలు, అన్నపూజ, ఆకు పూజ నిర్వహించారు. భైంసా మండలంలోని చుచుంద్, ఇలేగాం, సిరాల, వానల్‌పాడ్, సుంక్లితోపాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేక పూజలు, హారతి కార్యక్రమాలు జరిపించారు. కుభీర్ మండలంలోని బ్రహ్మేశ్వర్ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. కొండపై గల మలేశ్వర మందిరం, పార్డి(బి)లోని రాజరాజేశ్వర మందిరానికి సైయితం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. దిలావర్‌పూర్ మండలంలోని కదిలి గ్రామ పరిసర అటవీప్రాంతంలోని శ్రీమాతాన్నపూర్ణ పాపహేశ్వరాలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. నెలరోజులు పాటు జరిగే ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశారు.


కుభీర్: బ్రహ్మేశ్వర్ మందిరంలో భక్తులు

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

సారంగపూర్: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని అంగన్‌వాడీ కార్యకర్త వనజ. పద్మ, రమాదేవి, జ్యోతి అన్నారు. మండలంలోని జామ్, తాండ్ర(జి), ధని, జామ్ అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు నర్సయ్య, కిరణ్, అనిత ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీవిశారద, అంగన్‌వాడీ టీచర్లు గంగామణి, అరుణ, గంగవ్వ, అనీస్ బేగం, సునీత పాల్గొన్నారు.

‘ఇథనాల్’ పనులు నిలిపివేయాలి

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆయా గ్రామాల ప్రజలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 15వ రోజుకు చేరుకున్నాయి. గ్రామస్తులు మాట్లాడుతూ తమ పంటచేల నడుమ విషవాయువులు వెదజల్లే ఫ్యాక్టరీ నిర్మాణపు పనులు వెంటనే నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. ఫ్యాక్టరీ పనులు ఆపేంతవరకు దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

బల్దియా.. మా కష్టాలు కనవా..!?

నిర్మల్: ‘కనీసం నడిచేందుకూ వీలులేని రోడ్లు, ఎక్కడా సరిగ్గా లేని డ్రెయినేజీలు, ఎక్కడ పడితే అక్కడ నిలిచిన మురుగునీరు, ఇష్టారీతిన పెరిగిన పిచ్చిమొక్కలు.. అసలు పారిశుధ్యం, పరిశుభ్రత అంటే ఏంటో కూడా మేం మర్చిపోయాం.. ఇంతలా మేము అవస్థలు పడుతున్నా.. ఈ బల్దియాకు కనిపించడం లేదా..!?’ అంటూ జిల్లా కేంద్రంలోని కాంతినగర్ వాసులు ఆక్రోషం వెళ్లగక్కారు. నిత్యం తమ అవస్థలను తట్టుకోలేక ఇలా సోమవారం మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు తక్షణమే స్పందించకపోతే నిరసనలు పెంచుతామని హెచ్చరించారు.


నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

తానూరు: విద్యాప్రమాణాలు పెంచడానికి విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఎంఈవో సుభాష్ సూచించారు. సోమవారం ఎల్వీ స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు నిర్వహించిన (ఎన్‌ఏఎస్) ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లము, గణితంలో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్, సీఆర్పీ గంగాధర్, డీఆర్పీలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామడ: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి వై.వెంకట రమణారెడ్డి సూచించారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజుల న్యాస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) మండలస్థాయి శిక్షణలో భాగంగా మొదటి రోజు కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు ప్రమోద్ రాం, సరిత, శ్రావ్య, అంజయ్య పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మండల నోడల్ అధికారి ఆర్ అశోక్ వర్మ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో మండల రీసోర్స్ పర్సన్‌లు మోహన్, తేజ, రాజేశ్వర్, సాయన్నలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ సెక్టోరియల్ అధికారి సలోమి కరుణ, జిల్లా సెక్టోరియల్ అధికారులు నర్సయ్య, లింబాద్రి, జిల్లా రిసోర్స్ పర్సన్ దాసరి శంకర్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు మహేందర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 50 శాతం మందికి ఒకరోజు జాతీయ సాధనా సర్వే 2024పై సోమవారం ఎంఈవో మధుసూదన్ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్లు శ్రీధర్‌బాబు, మోయిజుద్దీన్, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌రావు, మండల నోడల్ అధికారి జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.


తానూరు: మాట్లాడుతున్న ఎంఈవో సుభాష్